# పాండిత్య సాధన నికష, నిర్మాణం, నిర్వహణ, విశ్లేషణ

1. అభ్యసన కృత్యాలను నిర్ణయించేవారు?

ఎ) విద్యావేత్తలు బి) ఉపాధ్యాయులు సి) విద్యార్థులు డి) ఎవరూ కాదు

2. నికషల సహాయంతో విద్యార్థులకు తగిన మార్కులు రాబట్టే విధానం?

ఎ) మూల్యాంకనం బి) మాపనం సి) పరీక్ష డి) అభ్యసనం

3. ముందుగా నిర్ణయించిన విద్యా లక్ష్యాలు ఏ మేరకు సాధించబడ్డాయో తెలిపేది?

ఎ) బోధన బి) చర్యలు సి) మూల్యాంకనం డి) కృత్యాలు

4. విద్యార్థుల వికాస మాపనానికి సంబంధంలేని మాపనం?

ఎ) నియోజనాలు బి) పరీక్షలు సి) ప్రాజెక్టులు డి) ఏవీ కావు

5. విద్యార్థి పూర్వ జ్ఞానాన్ని పరీక్షించే సమయంలో ఎక్కువగా వాడేవి?

ఎ) రాత పరీక్షలు బి) ప్రయోగ పరీక్షలు సి) మౌఖిక పరీక్షలు డి) పైవన్నీ

6. విద్యార్థులు స్వేచ్ఛగా తమ ఆలోచనలను రాసేందుకు ఉపయోగపడే ప్రశ్నలు?

ఎ) విషయతంత్ర బి) వ్యాసరూప ప్రశ్నలు సి) చెక్‌లిస్ట్ డి) రేటింగ్ స్కేల్

7. వ్యాసరూప పరీక్షల ద్వారా కలిగే ప్రయోజనం?

ఎ) సృజనాత్మకత బి) భాషా పరిజ్ఞానం సి) తార్కికత డి) పైవన్నీ

8. ఉచ్ఛారణ దోషాలను సరిదిద్దేందుకు ఉపయోగపడే పరీక్షలు?

ఎ) రాత పరీక్షలు బి) మౌఖిక పరీక్షలు సి) ప్రయోగాత్మక పరీక్షలు డి) నియోజనాలు

9. యోగ్యతా పత్రాలుండే మూల్యాంకనం?

ఎ) నిర్మాణాత్మక బి) సంగ్రహ సి) లోప నిర్ధారణ డి) ఏదీకాదు

10. ఉపాధ్యాయ నిర్మిత పరీక్షలు?

ఎ) రాతపూర్వక బి) మౌఖిక సి) ప్రయోగ డి) పైవన్నీ

11. విశ్లేషణ సామర్థ్యాన్ని పరీక్షించేందుకు ఉపయోగ పడే ప్రశ్నలు?

ఎ) వ్యాసరూప బి) సంక్షిప్త సమాధాన సి) లఘు సమాధాన డి) విషయ నిష్ఠ

12. విషయ నిష్ఠ పరీక్షలు కానివి?

ఎ) బహుళైచ్ఛిక ప్రశ్నలు బి) జతపరచడం సి) మాస్టర్ లిస్ట్‌లు డి) ప్రశ్నల రూపం

13. ప్రత్యామ్నాయ ప్రతిస్పందన ప్రశ్నల ద్వారా పరీక్షించదగ్గ లక్ష్యం?

ఎ) జ్ఞానం బి) అవగాహన సి) వినియోగం డి) నైపుణ్యం

14. సాధారణంగా ప్రతిపుష్టి ఏ పరీక్షల ద్వారా జరుగుతుంది?

ఎ) సాధన బి) పరిపుచ్ఛ సి) మౌఖిక డి) చర్చ

15. సాధన పరీక్ష నిర్వహించే సందర్భం?

SAKSHI

ఎ) యూనిట్ పూర్తయ్యాక బి) పాఠ్యాంశం పూర్తయ్యాక
సి) యూనిట్ పూర్తయ్యాక, పాఠ్యాంశం పూర్తయ్యాక డి) పుస్తకం మొత్తం పూర్తయ్యాక

**16. విషయ తంత్ర పరీక్షలను మన దేశంలో ప్రవేశపెట్టాలని సూచించిన వారు?**

ఎ) బ్లూమ్ బి) కొఠారి సి) ముదలియార్ డి) ఎవరూ కాదు

**17. యూనిట్ నికషలోని లక్ష్యాలను విషయాన్ని కలిపి చూపించే పట్టిక?**

ఎ) అంకెల పట్టిక బి) బ్లూప్రింట్
సి) విషయ భారత్వ పట్టిక డి) లక్ష్యాల భారత్వ పట్టిక

**18. గణనలో నిష్పాక్షికంగా ఉండే ప్రశ్నలు?**

ఎ) బహుళైచ్ఛిక ప్రశ్నలు బి) వ్యాసరూప ప్రశ్నలు
సి) మౌఖిక ప్రశ్నలు డి) పైవన్నీ

**19. త్రిభుజ నిర్మాణ క్రమాన్ని వివరించండి అనేది ఏ రకమైన ప్రశ్న?**

ఎ) విషయ తంతు బి) వ్యాసరూప సి) ప్రయోగాత్మక డి) ఏదీకాదు

**20. 'జతపరచడం' ఏ రకమైన ప్రశ్న?**

ఎ) వ్యాసరూప బి) లక్ష్యాత్మక
సి) సంక్షిప్త సమాధాన డి) లఘు సమాధాన ప్రశ్న

**21. వృత్తం : 2Πr :: ...................... : 2(l + b) ఈ ప్రశ్న ఏ రకానికి చెందినది?**

ఎ) మాస్టర్ లిస్ట్ బి) వర్గీకరణ సి) పూరణం డి) సాదృశ్య రూపం

**22. "8, 16, 32, 62, 128 లో విభిన్నమైంది ఏది?" అనేది ఏ రకమైన ప్రశ్న?**

ఎ) మాస్టర్ లిస్ట్ బి) వర్గీకరణ సి) పూరణం డి) సాదృశ్య రూపం

**23. "వృత్త పరిధి = 2Πd (అసత్యం)" అనేది ఏ రకమైన ప్రశ్న?**

ఎ) ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు బి) ప్రశ్నల రూపం
సి) సాదృశ్య రూపం డి) వర్గీకరణ రూపం

**24. "భుజాల ఆధారంగా త్రిభుజాలు ఎన్ని రకాలు?" అనేది ఏ రకమైన ప్రశ్న?**

ఎ) సంక్షిప్త సమాధాన ప్రశ్న బి) లఘు సమాధాన ప్రశ్న
సి) విషయ నిష్ఠ ప్రశ్న డి) ఏదీకాదు

**25. "20లోపు బేసి సంఖ్యలు తెలపండి" ఏ రకమైన ప్రశ్న?**

ఎ) మౌఖిక ప్రశ్న బి) వ్యాసరూప ప్రశ్న సి) సంక్షిప్త సమాధాన ప్రశ్న డి) పైవన్నీ

**26. ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు గల ప్రశ్నల తయారీకి సూచన కానిది?**

ఎ) అనిశ్చిత వాక్యాలు ఇవ్వరాదు బి) వాక్యం నిర్దిష్టంగా ఉండాలి
సి) సత్యం అసత్యం నిర్ణయించలేని వాక్యాలు ఇవ్వాలి
డి) ఒకే సమాధానం కలిగిన ప్రశ్నలు వరుస క్రమంలో ఇవ్వరాదు

SAKSHI

27. బహుళైచ్ఛిక ప్రశ్నల తయారీకి సూచన కానిది?

ఎ) ప్రశ్నకు ఒకే సమాధానం ఉండకూడదు

బి) అన్ని సమాధానాలు సంభవనీయంగా ఉండాలి

సి) ప్రశ్నకు మూలం స్పష్టంగా ఉండాలి

డి) ప్రతి ప్రశ్నకు జవాబు ఊహించేదిగా ఉండకూడదు

28. యూనిట్ పరీక్షను రూపొందించేందుకు సోపానం కానిది?

ఎ) నికష పథక నిర్మాణం

బి) ప్రశ్నల వారి విశ్లేషణ

సి) ప్రశ్నపత్ర సవరణ

డి) జవాబు పత్ర సవరణ

29. కిందివాటిలో లఘు సమాధాన ప్రశ్నల రకం కానిది?

ఎ) జతపరచడం బి) ప్రశ్నల రూపం సి) సాదృశ్య రూపం డి) సంసర్గం

30. సిలబస్‌లోని ఎక్కువ అంశాలను పరీక్షించడానికి వీలయ్యే ప్రశ్నలు?

ఎ) వ్యాసరూప ప్రశ్నలు

బి) సంక్షిప్త సమాధాన ప్రశ్నలు

సి) ప్రయోగ పరీక్షలు

డి) ఏదీ కాదు

## సమాధానాలు

1) బి 2) బి 3) సి 4) డి 5) సి 6) బి 7) డి 8) బి 9) బి 10) డి 11) ఎ 12) డి 13) ఎ 14) సి 15) సి 16) సి 17) బి 18) ఎ 19) బి 20) బి 21) డి 22) బి 23) ఎ 24) బి 25) ఎ 26) సి 27) ఎ 28) డి 29) ఎ 30) బి